REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 6-6-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 ⁑ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 23

శాసనసభనుండి ఎగువసభకు ఎన్నికకావలసిన

# 31 స్థానాలకు 20 మంది కాంగ్రెస్ అభ్యర్థులు

## శ్రీమతి భారతీదేవిరంగా, అల్లూరి, బ్రహ్మయ్యగార్లకు స్థానం

### గూడూరు ఛేర్మెన్ శ్రీ పసుపులేటి సిద్దయ్యానాయుడుగారికి అభ్యర్థిత్వం

శాసనసభనుండి ఎగువసభకు ఎన్నిక కావలసిన 31 స్థానాలలో కాంగ్రెస్ 21 మంది అభ్యర్థులను నిర్ణయిస్తుందని తెలుస్తున్నది. అభ్యర్థుల నిర్ణయంకూడా జరిగిపోయి జాబితా ప్రకటింపబడింది.

1. చీకటి పరశురామనాయుడు
2. గుడివాడ అప్పలస్వామి
3. మంతెన సుబ్బరాజా
4. అల్లూరు సత్యనారాయణరాజా లేదా విజయరామరాజా
5. గొట్టిపాటి బ్రహ్మయ్య
6. శ్రీమతి భారతీదేవి రంగా
7. దామెర్ల రమాకాంతరావు
8. షేక్ గాలిబ్ సాహెబు
9. పసుపులేటి సిద్దయ్యనాయుడు
10. సీతారామయ్య (కడపజిల్లా)
11. విలియమ్స్ (చిత్తూరు)
12. మద్దూరు సుబ్బారెడ్డి
13. జె. సి. నాగిరెడ్డి
14. మాడపాటి హనుమంతరావు
15. కె. వి. నరసింగరావు
16. ఎస్. వి. జగన్నాథం
17. యం. నారాయణ రెడ్డి
18. ఆర్. ప్రకాశరెడ్డి
19. భోజారెడ్డి
20. ఫెయిల్ పున్నసాశేం
21. మాజీ కె. యల్. పి. వారికి యివ్వబడు తుందట. పేరు ప్రకటింపబడలేదు.

కాని చివరి నిముషంవరకు కౌన్సిల్ అభ్యర్థి అని నిర్ధారణైపోయి వుండిన మంత్రి శ్రీ వల్లూరు బసవరాజుగారిపేరు అందులోలేదు. వారికి బదులు యిర్రిగే పణామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారి పేరు చేర్చబడింది. ఈ చివరి నిముషం మార్పుకు కారణమేమిటో ఆశ్చర్యంగావున్నది.

బహుశా యీమార్పు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిమీద జె. వి. కి వున్న పలుకు బడికి నిదర్శనమేమో! తెలంగాణాలోని సంజీవరెడ్డిగారి వర్గంలో వి. బి. రాజు, కె. వి. నరసింగరావుల మధ్య విభేదాలున్నాయని, అందులో కె. వి. పట్ల శ్రీ సంజీవరెడ్డిగారు పక్షపాతం వహిస్తుంటారనే వదంతి వున్నది. కౌన్సిలుకు ఎన్నికయ్యే తెలంగాణా మంత్రి నాయకుడుగాకూడా వుంటాడు కాబట్టి, యీ యిరువురిమధ్య పోటీకి అదికారణమై వుండవచ్చు. ఈమార్పు పరిణామాలు రాష్ట్ర రాజకీయాలలో ఏ విధంగా వుండబోతవో చూడవలసివున్నది.

⁂

కాంగ్రెస్ వాదులుగావుండి, కౌన్సిలుకు స్వతంత్రంగా పోటీచేస్తున్న శ్రీ త్రిపురాని రాఘవదాసు, లోకి రెడ్డిగారలు కాంగ్రెస్ నుండి తాత్కాలికంగా తొలిగించబడ్డారు.

రాఘవదాసు విశాఖ శ్రీకాకుళం స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి కౌన్సిలుకు పోటీ చేస్తున్నారు. అన్ని నియోజక వర్గాలలో వలెనే, యిక్కడా సంజీవరెడ్డిగారు తనవ్యతిరేక పక్షంవారి నొక్కరినీ నిలబెట్టచేయలేదు. ఈ నియోజక వర్గంలో ఎదుటివారు గుర్తించక పోయినా లచ్చన్న వర్గంవారికి మంచిబలం వుంటుంది. శాసనసభకు జరిగిన గత రెండు ఎన్నికలలో లచ్చన్న వర్గంవారు ఎక్కువ మంది ఎన్నిక కావడం తెలిసిన విషయమే. 1951 ఎన్నికలలో యీ జిల్లాలలో కాంగ్రెస్ పూర్తిగా దెబ్బతినగా, లోక్ పార్టీ మాత్రమే అత్యధిక స్థానాలు పొందగలిగింది. ఈ పరిస్థితుల్లో—శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు సూచించినట్లు—రెండుస్థానాలైన వారికి యిచ్చివుంటే కాంగ్రెస్ వర్గాలలో చీలిక రాకుండా వుండేది.

ఏమైనా కాంగ్రెస్‌ను ధిక్కరించేవారిపట్ల చర్యతీసుకున్నందుకు రాష్ట్ర కాంగ్రెస్‌ను ఆక్షేపించలేము.

⁂

నెల్లూరు జిల్లాకు సంబంధించి గూడూరు మునిసిపల్ ఛేర్మెన్ శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడుగారు అభ్యర్థిగా నిలబెట్టబడ్డారు. వీరి అభ్యర్థిత్వం ఎంతోకాలంనుండి పూహింపబడ్డదే.

జిల్లాలో కౌన్సిల్ సభ్యత్వాలకు గూడూరు కేంద్రంగావడం విశేషం. నెల్లూరుజిల్లానుండి కౌన్సిలుకు పోటీచేస్తున్న ముగ్గురూ గూడూరు వారు. ఇందులో యిద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు. ఒకరు స్వతంత్రులు. కాంగ్రెస్ అభ్యర్థులేగాకుండా, స్వతంత్ర అభ్యర్థికూడా గెల్వగలడని అంటున్నారు.

కౌన్సిలుకు స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న అభ్యర్థులెవరూ జిల్లాలో లేరు. గుంటూరు — కృష్ణజిల్లాల మీద కేంద్రీకరిస్తున్నట్లున్నది. జిల్లాలో ఎవరి కాచ్చేవోట్లు వారికి యిదివరకు నిర్ధారణై పోయినందున, యిక్కడ ఎక్కువ శ్రమపడవలసిన అవసరం లేదనేది వారి వుద్దేశ్యం. అదీగాక ఎక్కువ ఓట్లకు ఆ రెండు జిల్లాలమీద ఆధారపడవలసిందే కాబట్టి, కృష్ణ—గుంటూరు జిల్లాలలో ఎక్కువ తిరుగుతుండవచ్చు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డిగారి పక్షంగా మాత్రం, జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు, నెల్లూరుజిల్లాలో ఎక్కువగా కృషిచేస్తున్నారు.

⁂

రాజ్యసభసభ్యులు షేక్ గాలిబ్ సాహెబ్ గారు ఆంధ్రప్రదేశ్ ఎగువసభ సభ్యులుగా తీసుకోబడుతున్నారు కాబట్టి, వారిస్థానంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు రాజ్యసభ సభ్యులుగా ఎన్నుకోబడెదరు. ఈవార్తను 'జమీన్ రైతు' యింతకుముందే తన పాఠకుల కందజేసి యున్నది.

—కొరవ 12వ పేజీలో

మనసులో మనసు కలసినట్లున్నది!



★

భటాచ్ మిల్సు
మెర్సరైజుడు
మలాగా ప్రింటెడ్ వాయిల్

* * *

అరవింద్ మిల్సు
ఫాస్టుకలర్
పిరమిడ్ ప్రింటెడ్ వాయిల్

* * *

న్యూ షరాక్ మిల్సు
హైకనూపర్ఫ్
ష్యామా ప్రింటెడ్ వాయిల్

★

రాయవరపు
శంకరయ్యా & సన్సు
EXPERTS IN SILKS
ట్రంకురోడ్డు - నెల్లూరు
TELEPHONE : 130
RATES ARE FIXED PLEASE

# నెల్లూరు వర్తమానాల్లో

విమర్శకుడు

## వి. ఆర్. కాలేజి బి. ఏ. ఫలితాలు

## స్కూల్ ఫైనల్ ఫలితాలు

## పెండ్లికట్నం రు. 25 లు

వర్తమానములను ఉత్తములు రెండు గాక!

—నెల్లూరు వెంకట్రామానాయుడు.

## ప్రమాదాలు : మరణాలు

### తల్లి, ఇద్దరు బిడ్డలు

### మనిషి, రెండు ఎద్దులు

### పిడుగుపడి ఇరువురు

### నిద్రాపడి మరణం

### లారీ ప్రమాద మరణం

## కలెక్టరు మార్పు

## అనందరామ్, లూథర్‌గార్ల అమోఘసేవ

### ఆంధ్రప్రభుత్వ ప్రశంస

గత నవంబరులో సూళ్లూరు పేట వరదప్రమాదానికి గురియై నపుడు, తమ ప్రాణాలనుగూడా లెక్కచేయకుండా, అమోఘంగా సేవచేసినందుకు డి. యస్. పి. శ్రీ అనందరాం, గూడూరు సబ్ కలెక్టరు శ్రీ నార్మన్ లూథర్ గార లను ప్రశంసిస్తూ ఆంధ్రప్రభుత్వం వ్రాసింది. ఇదివారి అభ్యున్నతికి ఎంతో దోహదకారి కాగలదు.

ప్రభుత్వ ప్రశంసలు పొందిన పై యిరువురు అధికార్లను మేము అభినందిస్తున్నాము.

## ఎడ్వర్డు ప్రవర్తనకు నిరసన

## తెబూరు తగాదా రాజీ

## ధర్మరాజుల తిరునాళ్లు

## ఏటికి నీళ్లు

## నీటిమట్టం

## నెల్లూరు బజారు

## సీతారామ మైకాగని యజమానుల- కార్మికుల రాజీ

## మున్సిపల్ ఏజిటింగు


# సీజను ప్రారంభమైంది

* * * * * *

ఎముకలపొడి వేయుటకు సీజను ప్రారంభమైంది

రైతులు ఎముకలపొడిని కొడవలూరులో మా మిల్లువద్దగాని, నెల్లూరులో మా ఆఫీసువద్దగాని పొందవచ్చును.

అలస్యమైన స్టాకు అయిపోవచ్చును

రైతులు త్వరపడవలెను

ఆంధ్ర బోన్‌మిల్లు కంపెనీ

ఫ్యాక్టరీ : కొడవలూరు • ఆఫీసు . నవాబుపేట—నెల్లూరు

అంతా పెండ్లిమయం!

ప్రపంచమంతా పెండ్లిమయం!!

ఎందరెన్ని పెండ్లిండ్లు చేసికొన్నా మేముమాత్రం వెనుకంజ వేయము

| | | |
|---|---|---|
| పట్టు | — | సిల్కు |
| నూలు | — | నేత |
| మిల్లు | — | మల్లు |

ఎందులో కావాలన్నా - ఎన్నిరకాలైనా వున్నవి.

మీ ఆగమనమే మా ఆశ!

—— లక్ష్మీ స్టోర్సు ——

(Specialists in Silks)

చిన్నబజారు • నెల్లూరు

నెల్లూరులో అత్యుత్తమ తరగతికి చెందిన

కాఫీ - భోజన - వసతి గృహం



టిఫిన్లు, పెండ్లి విందులు టీ పార్టీలకు ప్రత్యేకఏర్పాట్లు

*

విద్యార్థులకు రుచికరమైన ఇంటిభోజనము

హోటల్ గోకుల బృందావనం

బృందావనం నెల్లూరు

నేడే ప్రారంభం!

* * * * * *

నూతన నగల వ్యాపారు

*

జై లక్ష్మీ జ్యూయలరీ

చిన్నబజారు , నెల్లూరు

పెట్రోలు ఇంజను అమ్మకం

* * *

హోటల్ భవానిలో విచారించండి


కొవూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 36 of 52 E. P. 75 of 57.

Represented by one Executive Officer

In the Court of the Subordinate Judge of Chittoor

P. Parandhaman Reddy,

—Petitioner.

—Respondent.

M. MUNUSWAMI NAIDU

B. H. Advocate.

జవహర్‌ైతు

# హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

కొంతకాలం క్రితం, ఎగువసభలో సభా నాయకుని హోదా నిర్వర్తించగల సభ్యుని ఎన్నుకోవాలి కదా, అలాంటివ్యక్తి ఎవరూ అని, ముఖ్యమంత్రిని విలేకరులు ప్రశ్నించి నప్పుడు, "నిరీక్షించండి; మేమందరికీ ఆశ్చర్యం కలిగించే నిర్ణయం చేస్తాము" అని సమాధానం ఇచ్చారు.

కాంగ్రెసు పక్షానికి నేడు వున్నస్థితినిబట్టి, ఎవరినైనా గెలిపించి, అతనిని సభా నాయకునిగానే కాదు, మంత్రిగా, అవసరమైతే సభాధ్యక్షుడుగా కూడా నిలబెట్టి గెలిపించ గలరు. మూడు కోట్లకుపైన కల ఆంధ్రులలో అటువంటి అభ్యర్థిత్వం వహించగల వ్యక్తుల కొదవలేదు. కాని వచ్చేనెల ఏర్పడనున్న మన ఎగువసభ విషయంలో, తెలంగాణా, ఆంధ్ర నాయకుల మధ్య జరిగిన "పెద్దమనుష్యుల ఒప్పందం" ప్రకారం, సంజీవరెడ్డిగారికి కొన్ని చిక్కులు ఏర్పడ్డాయి. ఈ ఒప్పందాన్ని అనుసరించి దిగువ సభాధ్యక్షుడు, సభానాయకుడు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు కనుక, ఎగువసభలో అధ్యక్షుడు, సభా నాయకుడు, తెలంగాణాకు చెందినవారై వుండాలి.

ఈ రెండు పదవులకు సమర్థులైనవారు, అనుభవజ్ఞులు కూడా అయిన వ్యక్తులు అవసరం. తెలంగాణానుంచి మరో మంత్రిని తీసుకుంటామనీ, అతను ఎగువసభాసభ్యుడై వుంటాడనీ సంజీవరెడ్డిగారు వెల్లడిచేసి నప్పుడు, నూకల నరోత్తమరెడ్డి, లేక ఆయన భార్య మంత్రికావచ్చునని వదంతులు వ్యాపించినా, అవి అంతగా విశ్వసనీయమనిపించ లేదు. వీరుభయులు వయసులో చిన్నవారు, వీరికిగల పార్లమెంటరీ అనుభవంకూడా బహుస్వల్పం. శ్రీమతి నరోత్తమరెడ్డి అసలు రాజకీయాలకే కొత్త.

ఈ కారణాలవల్ల ఇప్పటి మంత్రులలోనే ఒకరిని దిగువసభకు ఎన్నుకోవడం జరగవచ్చు నని ఒక అభిప్రాయం ఏర్పడింది. "ఒకవేళ అలాచేస్తే అందులో అనుచితం కాని, వింత కాని ఉండదు" అని సంజీవరెడ్డిగారికి అతి సన్నిహితుడైన ఒక మంత్రి అన్నారు. ఇలా అనుభవం, సీనియారిటీల తెలంగాణా మంత్రులలో కొండా వెంకటరంగారెడ్డి, మెహదీ నవాజ్ జంగ్, వల్లూరు బసవరాజుగారలు వున్నారు. మిగతా ఇద్దరు నరసింగరావులు, సంజీవరెడ్డిగారి హయాంలోనే మొట్టమొదటి సారిగా మంత్రులైనారు. రంగారెడ్డిగారిని మెహదీనవాజ్ గారిని కదిలిస్తారనుకోవడానికి అవకాశం లేదు. పైగా రంగారెడ్డిగారికి పెద్ద వయసు, చెవుడు అటంకాలైతే, తెలుగురాక పోవడం మెహదీనవాజ్ గారి లోటు. ఇక మిగిలేది వల్లూరు బసవరాజుగారు. వీరిఎన్నిక కు సంబంధించిన పిటీషను ఒకటి ప్రస్తుతం విచారణలో వుంది. విచారణ తీర్పు రాకపూర్వమే ఈయన ఎగువ సభకు ఎన్నికైతే అక్కడి సభానాయకుడై యథాప్రకారం మంత్రిగా వుంటారు.

ఇక సభాధ్యక్ష పదవికి ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావు పంతులుగారి అభ్యర్థిత్వం ఖాయమని, తెలుస్తోంది.

ఇది ఇలా వుండగా, శాసనసభ ముఖంగా అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజు గారు, రాష్ట్ర రాజకీయాల్లో పునఃప్రవేశించే సూచనలుకూడా కన బడుతున్నాయి.

శాసనసభనుంచి పైసభకు 31 మంది సభ్యులు ఎన్నిక కావలసి వుంటుంది. అన్ని స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించి నప్పటికీ 24 స్థానాలకంటె మించి కాంగ్రెసుకు దక్కక పోవచ్చును. రాజ్యసభ ఎన్నికలలోవలె ఇప్పుడుకూడా ఎవరూ పార్టీ క్రమశిక్షణను వుల్లంఘించక పోయినట్టయితే 24 స్థానాల్లోను విజయం తథ్యమనీ లేకపోతే 18 స్థానాలను ఏ పరిస్థితుల్లోనైనా గెలిచితీరతా మనీ ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుడు చెప్పాడు.

(3-6-58)

---

# అల్లూరికి మంత్రిత్వం?

(మెండటి పేట కొరవ)

డాక్టర్ గోపాలరెడ్డిగారు యీ నెలాఖరున తన శాసనసభ్యత్వానికి రాజీనామా యిస్తారని తెలుస్తున్నది.

• • •

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు రాజ్యసభ సభ్యత్వాన్ని వదలుకొని, ఆంధ్రప్రదేశ్ ఎగువసభ సభ్యులు కావడంవల్ల, వారు మంత్రిగా వరించబడే అవకాశాలున్నా యని రాజకీయవర్గాలు వూహాగానాలు చేస్తు న్నవి. ఆంధ్రప్రాంతంనుండి ఒకరిని మంత్రి వర్గంలోనికి తీసుకుంటానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్తున్న వ్యక్తి, వారిరువురికుంటున్న సాన్నిహిత్యాన్నిబట్టి, బహుశా శ్రీ అల్లూరి అయినా ఆశ్చర్యపడ పనిలేదు.

---

# పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

## మృగశిరకార్తె

జూన్ నెల 8 తేదీ ఆదివారం ఉదయం గం. 6-33 నిముషములకు మృగశిరకార్తె ప్రవేశము.

## ముహూర్తములు

జూన్ నెల 11, 12, 13 తేదీలు వివాహ ముహూర్తములు.

## జూన్ నెల తిథులు

| | | | |
|---|---|---|---|
| 7 | శని | షష్ఠి | రా 11-30 గం. వ. |
| 8 | ఆది | సప్తమి | రా 12-42 గం. వ. |
| 9 | సోమ | అష్టమి | రా 2-14 గం. వ. |
| 10 | మంగళ | నవమి | రా 3-56 గం. వ. |
| 11 | బుధ | దశమి | పూర్తి. |
| 12 | గురు | దశమి | ఉ 5-46 గం. వ. |
| 13 | శుక్ర | ఏకాదశి | ఉ 7-31 గం. వ. |

---


# అకాలంలో కూడా
# పండే పంటలు



కూలీ నైనికుడు నారాయణ ప్రస్తుతం తన పొలం దగ్గరే మకాం వేసుకొని సుఖంగా కాలక్షేపం చేస్తున్నారు. నాలుగు మూలలా తిరిగివచ్చిన వాడవడంవల్ల అతనికి లోకజ్ఞానం బాగా వుంది. డబ్బు అలా మూల కట్టి పెట్టినందువల్ల ఏమీ ప్రయోజనం లేదని అతనికి తెలుసును. అలాగని నగలూ, వస్తువులూ కొని దాచుకోవ డమూ అతనికి ఇష్టం లేదు—దొంగల భయం మూలాన. క్రితంసారి తన పంట అమ్మజూపటానికి పట్నం కెళ్ళినప్పుడు నారాయణ జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేటు ఒకటి కొన్నారు. ఈ పెట్టుబడి చాలా క్షేమమైనదనీ, ఇందువల్ల పన్ను లేకుండా వడ్డీ కిడుతుందనీ అతను ఎరుగును. పాలెంలో నారాయణ పొరుగున వున్నవారు కూడా ఇలాగే సర్టిఫికేట్లు కొన్నారు. వాళ్ళకి కూడా అగ్నిప్రమాదాలు, దొంగలు మొదలైన ప్రమాదాలవల్ల ఇంక భయం లేకుండా పోయింది.

చిన్న మొత్తం పొదుపు ఉద్యమం ద్వారా జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికెట్లు మొదలైన ప్రభుత్వ హామీ పత్రాలలో పెట్టుబడి పెట్టిన మీ డబ్బు మీకు లాభం చేకూర్చడమే గాక, జాతీయాభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచడానికి అవసరమయ్యే ధనసహాయం చేయడం కూడా జరుగుతుంది.

**12-ఏళ్ల జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లు**

- పన్ను లేకుండా సాలీనా 5·41% వడ్డీ.
- రూ. 5 మొదలు రూ. 5,000 వరకు వివిధ విలువల్లో అన్ని పోస్టాఫీసుల్లోనూ సులువుగా లభిస్తాయి.
- భారత ప్రభుత్వంచే హామీ ఇవ్వబడినవి.

చిన్న మొత్తం పొదుపు ఉద్యమం ద్వారా ప్రభుత్వంవారి ఇతర హామీ పత్రాలు:

*10 ఏళ్ల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్ సర్టిఫికేట్లు*
*పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు.*




## జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

ఈ పెట్టుబడులకు సంబంధించిన ఇతర వివరాలకు నాగపూరులోని నేషనల్ సేవింగ్సు కమీషనరు గారికి, మీ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్సు ఆఫీసరు గారికి వ్రాయండి.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press 170 Thipparajuvari St. Nellore.